## భారత రాజ్యాంగ పరిషత్ - ముఖ్యాంశాలు

» రాజ్యాంగ పరిషత్ ఏర్పాటును మొదటిసారిగా 1942లో ప్రతిపాదించింది క్రిప్స్ మిషన్.

» రాజ్యాంగ పరిషత్ ఆవశ్యకతను గురించి మొదట చెప్పిన వ్యక్తి ఎం.ఎన్. రాయ్.

» క్యాబినెట్ మిషన్ సూచన మేరకు రాజ్యాంగ పరిషత్‌ను 1946లో ఏర్పాటు చేశారు.

» రాజ్యాంగ పరిషత్‌కు ఎన్నికలు 1946 జులై నుంచి సెప్టెంబరు వరకు జరిగాయి.

» 1946, డిసెంబరు 9న రాజ్యాంగ పరిషత్తు మొదటి సమావేశం జరిగింది.

» మొదటి సమావేశానికి డాక్టర్ సచ్చిదానంద సిన్హా తాత్కాలిక అధ్యక్షుడిగా వ్యవహరించారు.

» 1946, డిసెంబరు 11న డాక్టర్ బాబూ రాజేంద్రప్రసాద్ రాజ్యాంగ పరిషత్తుకు శాశ్వత అధ్యక్షుడిగా ఎన్నికయ్యారు.

» 1946, డిసెంబరు 13న జవహర్‌లాల్ నెహ్రూ లక్ష్యాల తీర్మానాన్ని ప్రవేశపెట్టారు.

» లక్ష్యాల తీర్మానాన్ని 1947 జనవరి 22న ఆమోదించారు.

» 1947 జులై 22న జాతీయ పతాకాన్ని రాజ్యాంగ పరిషత్ ఆమోదించింది.

» రాజ్యాంగ ముసాయిదా కమిటీని 1947 ఆగస్టు 29న ఏర్పాటు చేశారు.

» 1949 నవంబరు 26న రాజ్యాంగాన్ని ఆమోదించారు.

» 1950 జనవరి 24న చివరిసారిగా సమావేశం జరిగింది. ఈ చివరి సమావేశంలోనే జాతీయ గీతం, జాతీయ గేయాలను ఆమోదించారు.

» 1950 జనవరి 26న భారత రాజ్యాంగం అమల్లోకి వచ్చింది.

» రాజ్యాంగ పరిషత్తు ఎన్నికల్లో జనాభా ప్రాతిపదికన రాష్ట్రాలు, సంస్థానాలకు ప్రాతినిధ్యం కల్పించారు.

» రాష్ట్రాల విధాన సభల సభ్యులు ఓటు బదిలీ అనే పద్ధతి ద్వారా తమ ప్రతినిధులను ఎన్నుకున్నారు.

» మొత్తం సభ్యుల సంఖ్య 389.

» రాష్ట్రాల నుంచి ఎన్నికైన సభ్యుల సంఖ్య 292.

» స్వదేశీ సంస్థానాల నుంచి ఎన్నికైన సభ్యుల సంఖ్య 93.

» చీఫ్ కమిషనర్ ప్రాంతాల నుంచి ఎన్నికైన సభ్యుల సంఖ్య 4.

» దేశ విభజన తర్వాత సభ్యుల సంఖ్య 299.

» 299 మందిలో ఎన్నికైన సభ్యులు 229, నామినేటెడ్ సభ్యులు 70.

» మొదటి సమావేశానికి హాజరైన సభ్యుల సంఖ్య 211.

» రాజ్యాంగ రచనకు పట్టిన సమయం 2 సంవత్సరాల 11 నెలల 18 రోజులు.

» సమావేశాలు నిర్వహించిన మొత్తం రోజులు 165.

» మొత్తం నిర్వహించిన సమావేశాలు 11.

» రాజ్యాంగ పరిశీలనకు పట్టిన సమయం 114 రోజులు.

» రాజ్యాంగ రచనకు అయిన మొత్తం ఖర్చు 64 లక్షలు.

» సంప్రదించిన రాజ్యాంగాలు 60.

» రాజ్యాంగ పరిషత్తులో మొత్తం మహిళా సభ్యులు 9 మంది.

» రాజ్యాంగ పరిషత్ చిహ్నం ఏనుగు.

» మౌలిక రాజ్యాంగంలో 395 ప్రకరణలు, 22 భాగాలు, 8 షెడ్యూళ్లు ఉన్నాయి.

» ప్రస్తుత రాజ్యాంగంలో 462 ప్రకరణలు, 25 భాగాలు, 12 షెడ్యూళ్లు ఉన్నాయి.

## భారత రాజ్యాంగంలో వివిధ దేశాల రాజ్యాంగాల నుంచి గ్రహించిన అంశాలు

| దేశ రాజ్యాంగం | గ్రహించిన అంశాలు |
|---|---|
| ఆస్ట్రేలియా | ఉమ్మడి జాబితా, పీఠికలో వాడిన భాష |
| రష్యా | ప్రాథమిక విధులు |
| అమెరికా | ప్రాథమిక హక్కులు, స్వతంత్ర న్యాయవ్యవస్థ, ఉపరాష్ట్రపతి ఎన్నిక, న్యాయ సమీక్ష, రాష్ట్రపతి తొలగింపు |
| దక్షిణాఫ్రికా | రాజ్యాంగ సవరణ, రాజ్యసభ సభ్యుల ఎన్నిక |
| ఫ్రాన్స్ | గణతంత్ర వ్యవస్థ |
| కెనడా | బలమైన కేంద్రప్రభుత్వం, కేంద్రానికి అవశిష్టాధికారాలు, సమాఖ్య విధానం |
| బ్రిటన్ | సమన్యాయ పాలన, ఏక పౌరసత్వం, స్పీకర్ హోదా, విధులు, క్యాబినెట్ తరహా పార్లమెంటరీ విధానం |
| జపాన్ | న్యాయసూత్రాలు, చట్టం నిర్ధారించిన విధానం |
| జర్మనీ | అత్యవసర పరిస్థితికి సంబంధించిన అధికారాలు |
| ఐర్లాండ్ | ఆదేశిక సూత్రాలు, రాజ్యసభకు విశిష్ట వ్యక్తులను నామినేట్ చేయడం, రాష్ట్రపతి ఎన్నిక |
| భారత ప్రభుత్వ చట్టం 1935 | రాష్ట్రపతికి, రాష్ట్రగవర్నర్లకు విశిష్ట అధికారాలు, కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల మధ్య అధికార విభజన, ద్విసభా విధానం |

## రాజ్యాంగ ప్రవేశికపై ప్రముఖుల వ్యాఖ్యానాలు

» "ప్రవేశిక రాజ్యాంగానికి ప్రాణం, ఆత్మ లాంటిది". - డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్

» "ప్రవేశిక అనేది రాజ్యాంగానికి ఒక గుర్తింపు పత్రం లాంటిది" - ఎం.ఎ. నానీపాల్కీవాలా

» "ఇదొక నిశ్చయాత్మక తీర్మానం, ఒక హామీ" - జవహర్ లాల్ నెహ్రూ

» "ప్రవేశిక అనేది మన కలలు, ఆలోచనలకు రాజ్యాంగంలో వ్యక్తీకరించుకున్న అభిమతం" - అల్లాడి కృష్ణస్వామి అయ్యర్

» 'ప్రవేశిక అనేది రాజ్యాంగ నిర్మాతల ఆశయాలు, లక్ష్యాలను తెలుసుకోవడానికి ఒక తాళం చెవి లాంటిది' - జె. డయ్యర్

» "అమెరికా స్వతంత్ర ప్రకటనకు అమెరికా రాజ్యాంగానికి ఎలాంటి సంబంధం ఉందో అదేవిధమైన సంబంధం భారత రాజ్యాంగ ప్రవేశికకు, భారత రాజ్యాంగానికి మధ్య ఉంది" - కె.ఆర్. బాంబ్‌వాలా

» "భారత రాజ్యాంగ ప్రవేశిక అమెరికా స్వతంత్ర ప్రకటనలాగే రాజ్యాంగ ఆత్మ, ప్రాణం, రాజకీయ వ్యవస్థ స్వరూపం, పవిత్ర నిర్ణయాన్ని తెలియజేస్తుంది. విప్లవం తప్ప మరొకటి దీన్ని మార్చలేదు" - జస్టిస్ హిదయతుల్లా

» "ప్రవేశిక అనేది రాజ్యాంగంలో అత్యంత పవిత్రమైన భాగం. ఇది రాజ్యాంగ ఆత్మ, రాజ్యాంగానికి బంగారు ఆభరణ తాళంచెవి లాంటిది" - పండిట్ ఠాకూర్ దాస్ భార్గవ

» "ప్రవేశిక అనేది భారత ప్రజాస్వామ్య గణతంత్రానికి రాజకీయ జాతకం" - కె.ఎం. మున్షి

» "ప్రవేశిక అనేది రాజ్యాంగానికి కీలక సూచిక లాంటిది. అలాంటి సూచికలు సాధారణంగా పాశ్చాత్య రాజ్య వ్యవస్థలో ఉంటాయి. ఇది భారత రాజ్యాంగంలో ఉన్నందుకు నేను పులకించి గర్వపడుతున్నాను" - సర్ ఎర్నస్ట్ బార్కర్

## భారత రాజ్యాంగంపై ప్రముఖుల వ్యాఖ్యలు

» కె.సి.వేర్ భారత రాజ్యాంగాన్ని అర్ధ సమాఖ్యగా అభివర్ణించారు.

» ఐవర్ జెన్నింగ్ న్యాయవాదుల స్వర్గం అని పేర్కొన్నారు.

» గాడ్విన్ ఆస్టిన్ సహకార సమాఖ్యగా వర్ణించారు.

» హెచ్.వి. కామత్ ఐరావతంతో పోల్చారు.

» ఐ.పి. గోయల్ సర్దుబాటు సమాఖ్యగా పేర్కొన్నారు.

» "రాజ్యాంగం వైఫల్యం చెందితే రాజ్యాంగాన్ని నిందించరాదు. అమలుపరిచేవారిని నిందించాలి"

- డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్

## రాజ్యాంగ రచనలో వివిధ కమిటీలు - అధ్యక్షులు

| కమిటీలు | | అధ్యక్షులు |
|---|---|---|
| » ప్రాథమిక హక్కులు | - | సర్దార్ వల్లభాయ్ పటేల్ |
| » రాష్ట్రాలకు సంబంధించిన కమిటీ | - | సర్దార్ వల్లభాయ్ పటేల్ |
| » నిబంధనల కమిటీ | - | డాక్టర్ బాబూ రాజేంద్రప్రసాద్ |
| » స్టీరింగ్ కమిటీ డాక్టర్ | - | డాక్టర్ బాబూ రాజేంద్రప్రసాద్ |
| » ప్రాథమిక హక్కుల ఉప కమిటీ | - | జె.బి. కృపలానీ |
| » డ్రాఫ్టింగ్ కమిటీ | - | డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ |
| » ఈశాన్య రాష్ట్రాల (గిరిజన), అస్సాం ప్రాంతాల కమిటీ | - | గోపీనాథ్ బార్డోలి |
| » మైనారిటీల కమిటీ | - | హెచ్.సి. ముఖర్జీ |
| » సుప్రీంకోర్టు అడహాక్ కమిటీ | - | ఎస్. వరదాచారి |
| » కేంద్ర అధికారాలు, కేంద్ర రాజ్యాంగ కమిటీ | - | జవహర్‌లాల్ నెహ్రూ |
| » ఆర్థిక, స్టాఫ్ కమిటీ | - | డాక్టర్ బాబూ రాజేంద్రప్రసాద్ |
| » క్రెడెన్షియల్ కమిటీ | - | అల్లాడి కృష్ణస్వామి అయ్యర్ |






» సభా కమిటీ - భోగరాజు పట్టాభి సీతారామయ్య

» అస్సాం ప్రాంతాలను మినహాయించి ఇతర ప్రాంతాల సబ్‌కమిటీ - ఎ.వి. ఠక్కర్

» ఆర్థిక అంశాలపై కమిటీ - నళినీ రంజన్ సర్కార్

» రాజ్యాంగ పరిశీలనా కమిటీ - అల్లాడి కృష్ణస్వామి అయ్యర్, జవహర్‌లాల్ నెహ్రూ



» జాతీయ పతాక తాత్కాలిక కమిటీ - డాక్టర్ బాబూ రాజేంద్రప్రసాద్

» చీఫ్ కమిషనర్ల ప్రాంతాలపై కమిటీ - డాక్టర్ పట్టాభి సీతారామయ్య

» సలహా సంఘం - సర్దార్ వల్లభాయ్ పటేల్

» కమిషన్ ఆన్ లింగ్విస్టిక్ ప్రావిన్సెస్ - ఎస్.కె. థార్

» ఆర్డర్ ఆఫ్ బిజినెస్ కమిటీ - కె.ఎం. మున్షి

» రాజ్యాంగ పరిషత్ విధులపై కమిటీ - గణేశ్ వాసుదేవ మౌలంకర్